మోడ్రన్ దోబీఘాట్ ప్రారంభమెప్పుడో?

- డోర్నకల్‌లో బీఆర్ఎస్ పాలనలోనే రూ.2కోట్లతో నిర్మాణం
- త్రీఫేస్ కరెంట్ ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం
- వెంటనే ప్రారంభించాలంటున్న రజక సంఘం నాయకులు

డోర్నకల్ బైపాస్ రోడ్డులోని మోడ్రన్ దోబీఘాట్

డోర్నకల్, జనవరి 17: పట్టణంలోని బైపాస్ రోడ్డులో నిర్మించిన మోడ్రన్ దోబీ ఘాట్ ప్రారంభోత్సవానికి నోచుకోవడంలేదు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం కులవృత్తులకు ప్రాధాన్యం ఇచ్చింది. రజకుల లాండ్రీ షాపులకు 200 యూనిట్లు ఉచిత కరెంట్ అందించింది. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించింది. అందులో భాగంగా రజకుల కోసం మున్సిపాలిటీ రూ.2కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో ఆధునిక హంగులతో మోడ్రన్ దోబీఘాట్ నిర్మించారు. కాంట్రాక్టర్ వందశాతం పనులు పూర్తి చేశారు. అవసరమైన ఆధునిక మిషన్లు, ఫ్యాన్లు, బల్బులు అమర్చారు. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు రాగా త్రీ ఫేస్ కరెంట్ కనెక్షన్ ఇవ్వలేదు. ఆతర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రాగా మోడ్రన్ దోబీ ఘాట్‌ను పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ప్రస్తుతం దోబీఘాట్ చుట్టూ ముళ్ల చెట్లు పెరిగాయి. త్రీఫేస్ కరెంట్‌తో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ నిర్మిస్తే దోబీ ఘాట్ వినియోగంలోకి తీసుకురావచ్చు. వెంటనే ప్రారంభిస్తే రజక కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి మోడ్రన్ దోబీఘాట్ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రజక సంఘం నాయకులు కోరుతున్నారు.

త్వరగా ప్రారంభించాలి

మోడ్రన్ దోబీఘాట్‌ను త్వరగా ప్రారంభించాలి. రజకులకు జీవనోపాధి కల్పించాలి. త్రీఫేస్ కరెంట్ కనెక్షన్ ఇచ్చి వినియోగంలోకి తీసుకురావాలి. మోడ్రన్ దోబీఘాట్ చుట్టూ చెత్తచెదారం, ముళ్లపొదలు పెరిగాయి.

– కొలిపాక పుల్లారావు,
మండల రజక సంఘం ఉపాధ్యక్షుడు

విస్తృతంగా ఎక్సైజ్ దాడులు

- నలుగురిపై కేసు నమోదు.. ఇద్దరి అరెస్ట్
- ఒకరిపై బ్రిచ్ కేసు నమోదు
- వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు

తొర్రూరు, జనవరి 17: ఎక్సైజ్ పోలీసులు గుడుంబా స్థావరాలపై విస్తృతంగా దాడులు చేసి, నలుగురిపై కేసు నమోదు చేసి, ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఎక్సైజ్ శాఖ వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు శుక్రవారం తొర్రూర్ ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తొర్రూరు ఎక్సైజ్ స్టేషన్, స్పెషల్ ఆఫీసర్ ఆర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో నాటుసారా నిర్మూలనకు విస్తృతంగా దాడులు చేసినట్లు తెలిపారు. సిబ్బందితో కలిసి దాడులు చేసి నలుగురిని అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి, 25లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని, 600 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు వివరించారు. గుడుంబా స్థావరాలపై నెలరోజులు విస్తృతంగా దాడులు నిర్వహిస్తామని, గుడుంబాను పూర్తిస్థాయిలో అరికట్టడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఏడు నెలల్లో మొత్తం 610 కేసులు, 469 మందిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఒక్కరిపై బ్రిచ్ కేస్ నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసు నమోదైన వారు రూ.1లక్ష జరిమానా లేదా ఏడాది జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. ఏఈఎస్ అసిస్టెంట్ కమిషనర్ ప్రవీణ్, ఎస్సైలు రవళిరెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు

20న దివ్యాంగుల ఉపకరణాల ఎంపిక శిబిరం

మహబూబాబాద్ రూరల్, జనవరి 17 : దివ్యాంగులు, వయోవృద్ధులకు అలెంకొ సంస్థ సహకారంతో ఈనెల 20న సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి ధనమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగుల కోసం బ్యాటరీ ట్రైసైకిల్స్, వీల్‌చైర్, వినికిడి యంత్రాలు, చేతికర్రలు, వాకింగ్ స్టిక్స్ వంటి ఉపకరణాలు అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు వినియోగించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9177260816 నంబరుకు సంప్రదించాలని కోరారు.

22 వరకు ఓపెన్ పరీక్షల ఫీజు గడువు

కొత్తగూడ, జనవరి 17: ఓపెన్ స్కూల్‌లో ఎస్ఎస్సీ, ఇంటర్ పరీక్షల ఫీజు గడువు ఈనెల 22 వరకు ఉన్నట్లు పాఠశాల కోఆర్డినేటర్ సారయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్‌లో నిర్వహించే ఆయా పరీక్షల ఫీజు గడువు అపరాధ రుసుము లేకుడా ఈనెల 22 వరకు ఉందని పేర్కొన్నారు. అపరాధ రుసుముతో ఈనెల 23 నుంచి ఫిబ్రవరి 6 వరకు ఉన్నట్లు వివరించారు. మరిన్ని వివరాలకు 849847317 నంబర్‌లో సంప్రదించాలన్నారు. అసిస్టెంట్ కోఆర్డినేటర్ సందీప్‌కుమార్ పాల్గొన్నారు.

ఫీల్డ్ వెరిఫికేషన్ పకడ్బందీగా చేపట్టాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 17 : రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కోసం ఫీల్డ్ వెరికేషన్ పకడ్బందీగా చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుంచి నాలుగు పథకాలు అమలు చేయనున్నందున షెడ్యూల్ ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

గడ్డివాములు దగ్ధం

కేసముద్రం, జనవరి 17: మండలంలోని ఉప్పరపల్లిలో రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. కత్తుల కుమారస్వామికి చెందిన 5ఎకరాల గడ్డి, బండి మంజులకు చెందిన ఎకరన్నర గడ్డివాము గ్రామంలో ఉన్నాయి. శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పూర్తిగా దగ్ధమైనట్లు బాధితులు తెలిపారు. వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. సుమారు రూ.65వేల నష్టం జరిగిందని చెప్పారు.

జిల్లా సదస్సు జయప్రదం చేయాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 17 : ఈ నెల 19న కార్మిక కర్షక ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో జరిగే సదస్సు జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు గునికంటి రాజన్న అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 44 ఏళ్ల క్రితం కార్మికుల హక్కులపై నిర్వహించిన సమావేశంలో పోలీసులు విచక్షణ రహితంగా జరిపిన కాల్పుల్లో అనేక మంది చనిపోయారని తెలిపారు. నాటి పోరాటాన్ని స్మరించుకుంటూ కర్షక ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కుంట ఉపేందర్, నాగన్న, వెంకన్న, రాము పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు నివారించాలి

బయ్యారం, జనవరి 17: రోడ్డు ప్రమాదాల నివారణకు నిబంధనలు పాటించాలని ఎస్సై తిరుపతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వాహనదారులకు అవగాహన కల్పించారు. వాహనాలు నడిపే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, హెల్మెట్ ధరించాలని సూచించారు. తప్పనిసరిగా అన్ని పత్రాలు కలిగి ఉండాలని చెప్పారు.

ప్రజా ఉద్యమాలు కొనసాగించాలి

కురవి, జనవరి 17: అమరుల స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సీపీఐ నాయకుడు సురేందర్ కుమార్ (సూరి) రెండో వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. నివాళులు అర్పించిన తర్వాత ఆయన మాట్లాడుతూ సూరి మూడు దశాబ్దాలు అనేక ప్రజాపోరాటాలకు నాయకత్వం వహించారని కొనియాడారు. మండల కార్యదర్శి కరణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్‌గౌడ్, కన్నె వెంకన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేశ్, దొంతు రామ్మూర్తి, దూదికట్ల సారయ్య, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, నిలిగొండ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సర్కారు దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

గూడూరు, జనవరి 17: సర్కారు దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్యాధికారి మురళీధర్ తెలిపారు. శుక్రవారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ) కేంద్రంలో గూడూరు, కొత్తగూడ, గంగారం, కోమట్లగూడెం పీహెచ్‌సీల వైద్యులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది గ్రామాల్లో గర్భిణుల వివరాలు సేకరించి సర్కారు దవాఖానల్లోనే సుఖ ప్రసవం అయ్యేలా చూడాలన్నారు. ఎంసీహెచ్ ప్రోగ్రాం అధికారి సారంగపాణి, వైద్యులు శ్రావన్‌కుమార్, విజయ్‌కుమార్, వీరన్న, యమున, శివప్రసాద్, రాంబాబు, ప్రత్యూష, మురళి, నవత, సునీత పాల్గొన్నారు.

రేషన్ షాపులపై విజిలెన్స్ దాడులు

మరిపెడ, జనవరి 17: మండలంలోని రేషన్‌షాపులపై రాష్ట్ర విజిలెన్స్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఇటీవల ఎఫ్‌సీఐ గోదాంలో రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలు జరిగాయని వివిధ సామాజిక మాధ్యామాల్లో వైరలైంది. దీంతో రాష్ట్ర విజిలెన్స్ అధికారులు మండలంలోని పలు గ్రామాల్లో దాడులు చేస్తున్నట్లు తెలుసుకొని కొందరు రేషన్ డీలర్స్ ఇండ్లకు తాళాలు వేసుకొని వెళ్లిపోయినట్లు తెలిసింది.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మరిపెడ, జనవరి 17: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై బొలగాని సతీష్ అన్నారు. శుక్రవారం మండలంలోని నీలికుర్తిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని డబ్బులు పోగొట్టుకోవద్దన్నారు. అదనపు ఎస్సై సంతోష్, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యం'

మహబూబాబాద్ రూరల్/ డోర్నకల్, జనవరి 17 : ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం సీరోలు మండలం మన్నెగూడెంలో, రాత్రి మహబూబాబాద్ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి పాత బజార్‌లోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు డప్పులు కొడుతూ ర్యాలీ నిర్వహించారు. విలేకరుల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. మాలల ఒత్తిడికి లొంగి సీఎం రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలేదన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే వెయ్యి గొంతులు, లక్ష డబ్బులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ నాయకులు గుగ్గిళ్ల పీరయ్య, యాకుబ్ పాషా, ప్రవీణ్, శ్రీనివాస్, సీరోలు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు తేలూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి తేలూరి భాస్కర్ పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం ఎరువులు విక్రయించాలి

బయ్యారం, జనవరి 17 : ఫెర్టిలైజర్స్ షాపు నిర్వాహకులు నిబంధనల ప్రకారం ఎరువులు, పురుగుమందులు విక్రయాలు చేయాలని డీఏవో విజయలక్ష్మీ అన్నారు. మండలంలోని కొత్తపేట, బయ్యారంలో ఫెర్టిలైజర్స్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ రైతులకు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. ఏడీఏ శ్రీనివాస్‌రావు, ఏవో రాంజీనాయక్ ఉన్నారు.

విలీనసభను జయప్రదం చేయాలి

కొత్తగూడ, జనవరి 17: ఏఐకేఎంఎస్‌ల విలీనసభను జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు బూర్గు వెంకటన్న, ఇడంపాక శ్రీశైలం అన్నారు. మండలంలోని బూర్గుగుంపు, ముస్మీ గ్రామాల్లో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 19న జిల్లా కేంద్రంలో జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు.

గుడుంబా రహిత జిల్లానే లక్ష్యం

జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికిరణ్

మహబూబాబాద్ రూరల్: గుడుంబా రహిత జిల్లాగా చేయడమే లక్ష్యమని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికిరణ్ అన్నారు. శుక్రవారం మానుకోట ఎక్సైజ్ డివిజన్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గుడుంబా స్థావరాలపై నిరంతరం దాడులు చేయనున్నట్లు తెలిపారు. గుడుంబా వల్ల కలిగే అనర్థాలపై తండావాసులకు కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధానంగా ఏపీలోని చిత్తూరు నుంచి వచ్చే నల్లబెల్లాన్ని పూర్తి కట్టడి చేసినట్లు తెలిపారు. 2022 నుంచి 2024 వరకు అనేక ప్రాంతాల్లో దాడులు చేసి నల్లబెల్లం, పటిక, స్వాధీనం చేసుకుని, బెల్లంపానకం, సారాయి స్థావరాలు ధ్వంసం చేసినట్లు వివరించారు. అనేక మందిపై పీడీ యాక్ట్ నమోదు చేశామని పేర్కొన్నారు. సీఐలు చిరంజీవి, నాగేశ్వర్‌రావు, నీరజ పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎక్సైజ్ సూపరిండెంటెండ్ రవికిరణ్

కార్యకర్తలకు అండగా ఉంటా..

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

పెద్దవంగర, జనవరి 17: కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన చేవిగోని రాములు, కుక్కల ఐలమ్మ అనారోగ్యంతో మృతి చెందటంతో మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి మాట్లాడారు. కష్టాల్లో ఉన్న ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి, అన్ని విధాలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సంజయ్, నాయకులు సుధీర్‌కుమార్, రాము, విజయా శ్రీనివాస్, నారాయణ, రవి, వెంకటేశ్వర్లు, యాకయ్య, భిక్షపతి, సతీష్, మల్లేశ్, యూత్ నాయకులు అనుధీప్, సతీష్, రాజు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాల్వల గండ్లు పూడ్చాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి

నెల్లికుదురు, జనవరి 17: ఎస్సారెస్పీ కాల్వల గండ్లు పూడ్చి జలాలు విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సారెస్పీ కాల్వలు పలుచోట్ల గండ్లు పడి ధ్వంసమయ్యాయని, కాల్వల్లో ముళ్లచెట్లు పెరిగాయని తెలిపారు. మరమ్మతులు చేయించాలని రైతులు పలుమార్లు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడే లేడని పేర్కొన్నారు. పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరుపాటి వెంకట్‌రెడ్డి, గుగులోత్ బిక్కు నాయక్, సర్పంచ్‌లు ఫోరం మండల మాజీ అధ్యక్షుడు బానోత్ భీముడు, ఎంపీటీసీ ఫోరం మండల మాజీ అధ్యక్షుడు బత్తిని అనిల్‌గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూత్ గ్రామ కమిటీ ఎన్నిక

బీఆర్ఎస్ పార్టీ పెద్దవంగర గ్రామ యూత్ అధ్యక్ష, కార్యదర్శులు రాజు, మల్లేశ్

పెద్దవంగర, జనవరి 17: బీఆర్ఎస్ పార్టీ యూత్ పెద్దవంగర గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం బీఆర్ఎస్ యూత్ గ్రామ కమిటీని పార్టీ గ్రామ అధ్యక్షుడు నిమ్మల విజయశ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడిగా అన్నపురం రాజు, ప్రధాన కార్యదర్శిగా జలగం మల్లేశ్, ఉపాధ్యక్షులుగా కూతురు సతీష్, ఈదునూరి కల్యాణ్ ఎన్నుకైనట్లు వివరించారు. పార్టీ నాయకులు సుధీర్‌కుమార్, రాము, నారాయణ, సతీష్, భిక్షపతి, యాకయ్య, అనుదీప్, ఉపేందర్, కార్తీక్, వెంకటయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

రేపు మెగా మెడికల్ క్యాంప్

మహబూబాబాద్ రూరల్, జనవరి 17 : ఈనెల 19న జిల్లాలోని గంగారం మండలం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. మెగా మెడికల్ క్యాంప్ పోస్టర్‌ను ఎస్పీ శుక్రవారం హెడ్ క్వార్టర్‌లో ఆవిష్కరించారు. అనుభవజ్ఞులైన గుండె, చెవి, ముక్కు, చర్మం వైద్యులతో వైద్య పరీక్షలు చేసి, మందులు అందించనున్నట్లు ఆయన తెలిపారు. కొత్తగూడ, గూడూరు మండలాల గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డీఎస్పీ తిరుపతి, సీఐలు పెండ్యాల దేవేందర్, బాబురావు, సర్వయ్య, రవి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ పనుల్లో నాణ్యత పాటించాలి

ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్, జనవరి 17 : ప్రభుత్వ మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలో మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు అధికారులతో కలిసి పరిశీలించారు. కాంట్రాక్టర్లు పనులు ఆలస్యం చేయటం వల్ల కళాశాల విద్యార్థులు ప్రాక్టికల్స్ చేయలేకపోతున్నారని, త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు ప్రత్యామ్నాయ వసతులు కల్పించాలన్నారు. తరగతి గదులు, ల్యాబ్‌లు, పరిసరాలను పరిశీలించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్, వార్డు కౌన్సిలర్ హరిసింగ్, శంతన్ రామరాజు పాల్గొన్నారు. కాగా, హార్టికల్చర్ కళాశాలను ఎమ్మెల్యే స్థానిక అధికారులు, రైతులతో కలిసి సందర్శించారు. పట్టణంలోని ఈదులపూసపల్లి రోడ్‌లో సీసీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

మెడికల్ కళాశాల నిర్మాణ పనుల మ్యాప్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

పెద్దచెరువు, తులారంను అభివృద్ధి చేయాలి

విజయబాబుకు వినతిపత్రం అందిస్తున్న మధుకర్‌రెడ్డి

బయ్యారం, జనవరి 17: మండలంలోని రైతులకు ప్రధాన సాగునీటి వనరులైన పెద్దచెరువు, తులారం ప్రాజెక్ట్ అభివృద్ధిపై దృష్టిసారించాలని సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి శుక్రవారం నీటిపారుదల శాఖ స్టేట్ చైర్మన్ మువ్వ విజయబాబుకు వినతిపత్రం అందించారు. ఇల్లందులో ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన నీటిపారుదల శాఖ అధికారులతో నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి వనరుల సమస్యపై వారికి వివరించారు. బయ్యారం, గార్ల మండలాలకు సాగునీరు అందించే పెద్దచెరువును పాకాల నీటితో నింపేందుకు కృషి చేయాలని కోరారు. 15కిలోమీటర్లు లిఫ్ట్ చేస్తే నేరుగా పందిపంపుల వాగు ద్వారా బయ్యారం పెద్దచెరువులోకి నీరు చేరుతుందని, చెరువు అలుగును మూడు ఫీట్లు ఎత్తు పెంచి లోపల పూడిక తీయాలని కోరారు. పెద్దచెరువు నీటిని తులారం ప్రాజెక్టుకు తరలించవచ్చని, తద్వారా 100 గ్రామాల రైతులు రెండు పంటలు పండించవచ్చని వివరించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి పరిశీలిస్తామని మువ్వ విజయబాబు అన్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య, సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, నాయకులు తమ్మిశెట్టి వెంకటపతి, రాసమల్ల నాగేశ్వరరావు, మందాటి శ్రీను, కేస నిరంజన్ పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి

కేసముద్రం, జనవరి 17: ఈనెల 19న అనంతారం ఆలయం నుంచి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్మారక స్థూపం వరకు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు తలపెట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు చాగంటి కిషన్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఉద్యమకారులకు నెలకు రూ.25వేల పింఛన్‌తోపాటు ఇందిరమ్మ గృహాల్లో తొలి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

టీయూఎఫ్ మండల అధ్యక్షుడిగా మౌనేందర్

నెల్లికుదురు: తెలంగాణ ఉద్యమకారులఫోరం (టీయూఎఫ్) మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన కుమ్మరికుంట్ల మౌనేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ ఫోరం జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో శుక్రవారం టీయూఎఫ్ మండల కమిటీ ఎన్నుకున్నారు. ఫోరం మండల ప్రధాన కార్యదర్శిగా కసరబోయిన విజయ్ యాదవ్, ముఖ్య సలహాదారులుగా మద్ది వెంకన్న, జిలుకర యాలాద్రిని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈనెల 19న జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమానికి ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. టీయూఎఫ్ తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు అన్నారపు వెంకన్నగౌడ్ పాల్గొన్నారు.

సర్వేలో అర్హులందరినీ గుర్తించాలి

ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ వినయ్‌కృష్ణారెడ్డి

గంట్లకుంటలో అధికారులకు సూచనలు చేస్తున్న ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి వినయ్‌కృష్ణారెడ్డి

పెద్దవంగర, జనవరి 17: సర్వే పకడ్బందీగా చేపట్టి ప్రభుత్వ పథకాల కోసం అర్హులందరినీ గుర్తించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా స్పెషల్ ఆఫీసర్ టీ వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. రైతుభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం శుక్రవారం మండలంలోని గంట్లకుంటలో కొనసాగుతున్న సర్వేను తనిఖీ చేశారు. గ్రామంలో తిరుగుతూ సర్వే పరిశీలించి మాట్లాడారు. అనర్హులను లబ్ధిదారుల జాబితాలో చేర్చొద్దని, చేర్చితే అధికారులదే బాధ్యత అని చెప్పారు. రోజువారీ కూలీ పనులు చేసుకునే ఏ కుటుంబం రేషన్‌కార్డు కోల్పోకుండా, జాబితాలో పేరు ఉండేలా చూడాలన్నారు. ఒకే వ్యక్తికి ఒకేచోట రేషన్‌కార్డు ఉంచాలన్నారు. వ్యవసాయ యోగ్యం కానీ భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో గణేశ్, ఎంపీడీవో వేణుమాధవ్, తహసీల్దార్ మహేందర్, ఏవో స్వామి పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

ఐటీడీఏ పీవోకు వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్

నెల్లికుదురు, జనవరి 17: మండలంలోని నెల్లికుదురు – తొర్రూరు ఆర్‌డబ్ల్యూఎస్ రోడ్డు నుంచి కునాయికుంట తండా వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ తండాకు రోడ్డు లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 2017 నుంచి 2021 వరకు పెండింగ్‌లో ఉన్న ఎస్టీ కార్పొరేషన్ నిధులను తక్షణమే విడుదల చేయాలని, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన నిరుద్యోగులు, పేదలకు స్వయం ఉపాధికి బ్యాంకుతో సంబంధం లేకుండా రుణాలు ఇవ్వాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, జనవరి 17: వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి అన్నారు. శుక్రవారం చాం